

22ND ANNIVERSARY
వసంతాల ఆద్యరోత్సవం 2004-2026

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 18-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 72 రూ॥ 6.00


# రోత రాతల చీకటి జ్యోతి..
# హరీష్‌కు అంటగట్టలేరు అపకీర్తి!







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ఆంధ్రా మీడియా తమ వంకర బుద్ది మార్చుకోదు!!
- అబద్దాలు రాయక పోతే ఆంధ్రా మీడియాకు పూట గడవదు.
- సిగ్గులేని బతుకులకు ఏనాడో దిగజారి పోయారు?
- ఊంచినా తుడుచుకు పోవడం అలవాటు చేసుకున్నారు?
- హరీష్ మీద విమర్శలకు తావులేదు!
- ఏదోరకంగా హరీష్ ను అబసుపాలు చేయాలనుకుంటున్నారు.
- మళ్లీ కారు గెలిస్తే కర్రుతో వాతలు పెడతారని తెలుసు.
- కారు పార్టీ అధికారంలో వుంటే సీమాంధ్ర మీడియా ఆటలు సాగవు.
- హరీష్ రావు మీద అసత్యాలు రాయకపోతే నిద్ర పట్టదు.
- అయినా కొన్ని ఆంధ్రా మీడియా సంస్థలు మారవు.
- చీకొట్టించుకోకుండా మీడియా నడుపుకోలేరు.
- హరీష్ రావు మీద పదే పదే అవే అసత్య వార్తలు.
- హరీష్ రావును నిందించే అవకాశం లేదు.
- అక్రమాలు చేసినట్లు ఎక్కడా ఆధారాలు లేవు!
- కేసీఆర్ కు దూరం చేసి బీఆర్ఎస్ మీద పగ తీర్చుకోవాలనుకుంటున్నారు.
- చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నారు?
- తెలంగాణ మీద విషం చిమ్మడమే ఆంధ్రా మీడియా నైజమని నిరూపించుకుంటున్నారు.
- కంట్లో నలుసు కూడా పడకుండా కాపాడిన కేసీఆర్.
- అయినా కృతజ్ఞత లేని ఆంధ్రా మీడియా.
- చంద్రబాబు చేసిందే అభివృద్ధి అని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.
- ఈ తరం తెలంగాణ యువతను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు.
- ఆంధ్రా, తెలంగాణల మధ్య చిచ్చు రేపాలని చూస్తున్నారు.
- పూటకో వార్త పేరుతో రోత రాతలు రాస్తున్నారు.
- హరీష్ ను మానసికంగా ఇబ్బందులకు గురించేద్దామని కలలు కంటున్నారు.
- రాధాకృష్ణ రాతలు తెలంగాణ ప్రజలు నమ్మరు.
- వెంకట కృష్ణ సొల్లు ఎవడూ వినరు.
- ఉద్యమ చరిత్రకు చెదలు పట్టించాలని చూస్తున్నారు.
- కేసీఆర్ కు హరీష్ ను దూరం చేయాలని కుట్రలు పన్నుతున్నారు.
- ఆంధ్రా మీడియా అబద్దాలు తెలంగాణ ప్రజలు నమ్మరు.
- హరీష్ ను బెదిరించి దారిలోకి తెచ్చుకునే వాళ్ళు పుట్టలేదు.
- కేసులకు భయపడే నాయకుడు హరీష్ కాదు.
- పదవుల కోసం పాకులాడే నాయకుడు హరీష్ అసలే కాదు.
- పదవులను తెలంగాణ కోసం తృణ ప్రాయంగా హరీష్ అనేక సార్లు వదిలేశారు.
- తెలంగాణ కోసం హరీష్ జీవితం త్యాగం చేశారు.
- హరీష్ రావు చూడని పదవులు కాదు.
- ఎమ్మెల్యే కాక ముందే మంత్రి పదవి చేపట్టారు.
- హరీష్ కు తెలంగాణా ప్రజల గుండెల్లో వున్న ప్రేమ చాలు.
- పదవులు లెక్క కాదు, హరీష్ కు భయం అసలేదు.
- ఇతర పార్టీలలోకి వెళ్లాల్సిన అవసరం అసలే లేదు.
- ఇప్పటికే హరీష్ రావు అనేక సార్లు చెప్పినా ఆంధ్రా మీడియా నీచ బుద్ధి మానుకోదు

12లో



నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY
నమ్మకానికి ఆదర్శనీయం 2004-2026

# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక



గురువారం 18-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 72 రూ॥ 6.00





- ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని యూబీటీని దెబ్బతీసే వ్యూహం
- ప్రాంతీయ పార్టీల కుటుంబ పాలనకు వ్యతిరేకంగా బీజేపీ వ్యూహం
- బెంగాల్‌లో మమత కోటను కుప్పకూల్చిన బీజేపీ
- షిండే ద్వారా ఆపరేషన్ టైగర్ అమలు
- ఝార్ఖండ్‌లో మాత్రం జాగ్రత్త పడ్డ హేమంత్ సోరెన్
- మహారాష్ట్రలో పనిచేయని సంజయ్ రౌత్ వ్యూహాలు

## • చట్టంలోని లోసుగులను చక్కగా ఉపయోగించుకుంటున్న బీజేపీ




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రస్తుత మహారాష్ట్ర రాజకీయాల్లో అత్యంత సంచలనం సఅష్టిస్తున్న రాజకీయ వ్యూహమే "ఆపరేషన్ టైగర్". ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే నేతఅత్వంలోని అధికార శివసేన వర్గం, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన (యూబీటీ) పార్టీని దెబ్బతీసి, ఆ పార్టీ లోక్‌సభ ఎంపీలను తమ వైపు తిప్పుకోవడానికి చేపట్టిన రహస్య ఆపరేషన్‌కు ఈ పేరు పెట్టారు. అవిభక్త శివసేన పార్టీకి 'పులి' గుర్తు చిహ్నంగా ఉండేది, అందుకే ఈ ఆపరేషన్‌కు ఆ పేరు వచ్చిం ది. లోక్‌సభలో
ఉద్ధవ్ థాకరే (యూబీటీ) కి ప్రస్తుతం 9 మంది ఎంపీలు ఉన్నారు. యాంటీ-డిఫెక్షన్ లా (ఫిరాయింపుల నిరోధక చట్టం) ప్రకారం అనర్హత వేటు పడకుండా ఉండాలంటే 2/3 వంతు మంది ఎంపీలు విడిపోవాలి. అందుకే, కనీసం 6 నుండి 7 మంది ఎంపీలను తమ వైపు తిప్పుకుని, వారిని ఏకనాథ్ షిండే శివసేనలో విలీనం చేయడం లేదా లోక్ సభలో ప్రత్యేక గ్రూపుగా ఏర్పాటు చేయడం ఈ ఆపరేషన్ లక్ష్యం. దీనివల్ల కేంద్రంలోని ఎన్డీఏ (ఎన్డీఏ) ప్రభుత్వంలో ఏకనాథ్ షిండే బలం మరింత పెరుగుతుంది. తాజా నివేదికల ప్రకారం, ఉద్ధవ్ థాకరే క్యాంప్‌కు చెందిన 6 గురు తిరుగుబాటు ఎంపీలు ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ చేరుకున్నారు. ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే, అతని కుమారుడు శ్రీకాంత్ షిండే నివాసంలో వారితో మంగళవారం అర్ధరాత్రి రహస్యంగా సమావేశమైనట్లు సమాచారం. ఈ ఊహాగానాల నడుమ ఉద్ధవ్ థాకరే ముంబైలోని తన నివాసం 'మాతోశ్రీ'లో ఎంపీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా,
9 మందిలో కేవలం నలుగురు మాత్రమే స్వయంగా హాజరయ్యారు, మిగిలిన వారు అందుబాటులో లేకపోవడం ఈ ఆపరేషన్‌కు బలాన్ని చేకూర్చింది. శివసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 19న ఈ ఆపరేషన్ అధికారికంగా ముగిసే అవకాశం ఉందని, ఆ రోజున ఈ ఎంపీలు షిండే వర్గంలో చేరవచ్చని రాజకీయ వర్గాల టాక్. శివసేన నేత కఅపాల్ తుమనే మాట్లాడుతూ, 7 గురు ఎంపీలతో చర్చలు చివరి దశకు వచ్చాయని, వారు ఏకనాథ్ షిండే నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ ఈ వార్తలను పూర్తిగా ఖండించారు. ఎంపీలంతా తమతోనే ఉన్నారని, కొందరు మెడికల్ ఎమర్జెన్సీల వల్ల మీటింగ్‌కు రాలేకపోయారని చెప్పారు. అంతేకాదు, ప్రత్యర్థులను దెబ్బతీయ డానికి తాము "ఆపరేషన్ వోల్ఫ్" ప్రారంభిస్తామని, బీజేపీ తమ ఎంపీలను కొనడానికి ఒక్కొక్కరికి రూ.15 కోట్లు ఆఫర్ చేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. అలాగే, ఎంపీలు ఎవరైనా ఫిరాయిస్తే వారిని ప్రత్యేక గ్రూపుగా గుర్తించవద్దని











ఉద్ధవ్ వర్గం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాయడం మరో పరిణామం. మహారాష్ట్రలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ "ఆపరేషన్ టైగర్" విజయం సాధిస్తే, అది ఉద్ధవ్ థాక రే రాజకీయ భవిష్యత్తుకు, ప్రతిపక్ష కూటమికి కోలుకోలేని దెబ్బ అవుతుంది. "ఆపరేషన్ టైగర్" (ఉద్ధవ్ థాకరే ఎంపీలు, ఎమ్మెల్యేలను లాగేసుకునే వ్యూహం) సఫలమైతే, అసెంబ్లీ ఎన్నికల నాటికి మహాయుతి మరింత బలపడి, థాకరే బ్రాండ్ ఇమేజ్ భారీగా దెబ్బతినే ప్రమాదం ఉంది.

### సంజయ్ రౌత్ శకుని పాత్ర

మహాభారతంలో శకుని దుర్యోధనుడికి తప్పుడు సలహాలు ఇచ్చి కౌరవ వంశ నాశనానికి ఎ లా కారణమయ్యాడో, సంజయ్ రౌత్ కూడా ఉద్ధవ్ థాకరేకు తప్పుడు సలహాలు ఇచ్చి అసలైన శివసేన పార్టీ చీలిపోవడానికి కారణమయ్యారని ప్రత్యర్థులు భావిస్తారు. 2019లో బీజేపీతో ద శాబ్దాల బంధాన్ని తెంచుకుని, బద్ధశత్రువులైన కాంగ్రెస్, ఎన్‌సీపీలతో ఉద్ధవ్ థాకరే చేతులు కలపడం వెనుక రౌత్ వ్యూహమే ప్రధానం. ఈ అసహజ కూటమి వల్లే శివసేన తన హిందుత్వ గుర్తింపును కోల్పోయిందని, అది ఏకనాథ్ షిండే తిరుగుబాటుకు దారితీసిందని రవి రాణా, ప్రవీణ్ దారేకర్ వంటి నేతలు విమర్శిస్తారు. ప్రస్తుత "ఆపరేషన్ టైగర్" పరిణామాల నేపథ్యంలో, ఉద్ధవ్ థాకరే సేనను కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి రౌత్ ఢిల్లీలో ఉం టూ తెరవెనుక చక్రం తిప్పుతున్నారని, ఆయన "ఢిల్లీలో కూర్చుని శకుని పాత్ర పోషిస్తున్నారని" మహాయుతి నేత రవి రాణా ఇటీవల (జూన్ 2026లో) సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో రౌత్‌ను శకునిగా ముద్రవేసి నప్పటికీ, మరో వర్గం విశ్లేషకులు దీనిని భిన్నంగా చూస్తారు. సంజయ్ రౌత్ సొంతంగా నిర్ణయాలు తీసుకోరని, ఉద్ధవ్ థాకరే స్వయంగా చెప్పాల నుకున్న కఠినమైన విషయాలను రౌత్ తన పదునైన మాటల ద్వారా, సామ్నా పత్రిక ద్వారా బహిరంగంగా చెప్తారని కొందరి అభిప్రాయం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు వదిలివెళ్ళినా









ఆయన ఉద్ధవ్ థాకరే వెంటే నిలబడ్డారు. జైలుకు వెళ్లాల్సి వచ్చినా తన పంథా మార్చుకోలేదు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, మహాభారతంలో ధఅతరాష్ట్రుడికి యుద్ధాన్ని వివరించిన 'సంజయ్' పాత్రతో కూడా కొందరు రౌత్‌ను పోలుస్తారు. ధఅతరాష్ట్రుడి పక్కన ఉండి కథ నడిపినట్లు, ఈ సంజయ్ కూడా ఉద్ధవ్ థాకరే పక్కన ఉండి మహారాష్ట్ర రాజకీయాల్లో తనదైన కథనాన్ని సఅష్టిస్తుంటారని నెటిజన్లు రౌత్‌ను అభివర్ణిస్తారు. రాజకీయ వ్యూహాలు ప్రతిపక్షాలకు "శకుని మాయాజాలం'' లాగా అనిపించవచ్చు, కానీ ఉద్ధవ్ థాకరే వర్గానికి మాత్రం ఆయన పార్టీని కాపాడుకోవడానికి పోరాడుతున్న ఒక "సైనికుడు". రాజకీయం అనేది గెలుపోటముల చదరంగం కాబట్టి, ఎవరి కోణం లో వారు సంజయ్ రౌత్ పాత్రను విశ్లేషిస్తుంటారు.

### బెంగాల్ రాజకీయాలతో పోలికలు

మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాలకు, పశ్చిమ బెంగాల్‌లో తఅణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) లో జరుగుతున్న తాజా తిరుగుబాటుకు (జూన్ 2026 నాటి పరిణామాలు) చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. రెండు చోట్లా ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయడానికి దాదాపు ఒకే విధమైన వ్యూహాలు అమలు అయ్యాయి. అయితే, ఈ రెండింటి మధ్య కొన్ని ఆసక్తికరమైన పోలికలతో పాటు చాలా కీలకమైన తేడాలు ఉన్నాయి. మహారాష్ట్రలో ఏకనాథ్ షిండే, అజిత్ పవార్‌లు ఫిరా యింపుల నిరోధక చట్టం నుండి తప్పించుకోవడానికి తమ పార్టీల్లోని 2/3 వంతు కంటే ఎక్కువమంది ఎమ్మెల్యేలను చీల్చారు. ఇప్పుడు బెంగాల్‌లోని తఅణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) లో కూడా సరిగ్గా ఇదే జరిగింది. లోక్‌సభలో మొత్తం 28 మంది టీఎంసీ ఎంపీలు ఉండగా, కాకోలి ఘోష్‌దస్తీదార్ నేతఅత్వంలోని 20 మంది రెబెల్ ఎంపీలు (అంటే 2/3 వంతు కంటే ఎక్కువ) విడిపోయారు. మహారాష్ట్ర లో దేవేంద్ర ఫడ్నవీస్ ఎలాగైతే తిరుగుబాటును నడిపించారో, ఇప్పుడు బెంగాల్ విషయంలోనూ బీజేపీ వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. తిరుగుబాటు చేసిన టీఎంసీ ఎంపీలు సాయోని ఘోష్, ప్రసూన్ బెనర్జీ వంటి వారు బీజేపీ సీనియర్ నేత భూపేంద్ర యాదవ్, బెంగాల్ ఎల్ఓపీ సువేందు అధికారితో ఢిల్లీలో భేటీ కావడం దీనికి నిదర్శనం. మహారాష్ట్రలో షిండే వర్గం తామే "అసలైన శివసేన" అని ఎలా క్లెయిమ్ చేసిందో, ఇప్పుడు బెంగాల్ అసెంబ్లీలో తిరుగుబాటు చేసిన 60 మందికి పైగా టీఎంసీ ఎమ్మెల్యేల (రితబ్రత బెనర్జీ నేతఅత్వంలో) వర్గం తా మే "నిజమైన తఅణమూల్ కాంగ్రెస్" అని పార్టీ పేరు, గుర్తు కోసం పట్టుబడుతోంది. శివసేనలోఉద్ధవ్ థాకరే-ఆదిత్య థాకరేలపై, ఎన్‌సీపీలో శరద్ పవార్-సుప్రియా సూలేలపై తిరుగుబాటు వచ్చినట్లే, బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీల ఆధిపత్యం, కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగానే ఈ భారీ తిరుగుబాటు జరిగిందని రెబెల్స్ చెప్తున్నారు.

మహారాష్ట్రలో షిండే వర్గం తాము ఏ పార్టీలోనూ విలీనం అవ్వకుండా, ఎన్నికల సంఘం ద్వారా అసలైన పార్టీ గుర్తింపు తెచ్చుకుంది. కానీ బెంగాల్ టీఎంసీ రెబెల్ ఎంపీలు ఒక సరికొత్త చట్టపరమైన వ్యూహాన్ని ఎంచుకున్నారు. అనర్హత వేటు పడకుండా ఉండటానికి వారు "నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా" (ఎన్‌సీపీఐ) అనే ఒక చిన్న ప్రాంతీయ పార్టీలో విలీనం అయ్యా రు. ఈ విలీనం ద్వారా ఎన్డీఏ (ఎన్డీఏ) కూటమికి మద్దతు ఇస్తున్నారు. మహారాష్ట్రలో శివసేన చీలిక నేరుగా ఉద్ధవ్ థాకరే ముఖ్యమంత్రి పదవిని కోల్పోవడానికి, ప్రభుత్వం పడిపోవడానికి దారితీసింది. కానీ బెంగాల్‌లో ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల తర్వాతి పరిణామాల్లో బీజేపీ ఇప్పటికే స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. కాబట్టి, ఈ టీఎంసీ చీలిక ప్రభుత్వం పడిపోవడానికికాకుండా, ప్రతిపక్షంగా ఉన్న టీఎంసీ ఉనికిని పూర్తిగా దెబ్బతీయడానికి జరుగుతోంది. ప్రస్తుతంబెంగాల్‌లో టీఎంసీ మూడు ముక్కలైంది. 1. మమతా బెనర్జీ నేతఅత్వంలోని అసలైన వర్గం, 2. ఎన్‌సీపీఐ లో విలీనమైన 20 మంది రెబెల్ ఎంపీల వర్గం, 3. అసెంబ్లీలో తామే నిజమైన టీఎంసీ అని క్లెయిమ్ చేస్తున్న రెబెల్ ఎమ్మెల్యేల (రితబ్రత) వర్గం. మహారాష్ట్రలో విజయవంతమైన "పార్టీని నిలువునా చీల్చే వ్యూహం" దేశ రాజకీయాల్లో ఒక మోడల్‌గా మారింది. ఇప్పుడు అదే మోడల్‌ను మరింత అప్‌గ్రేడ్ చేసి, చట్టపరమైన లూప్‌హోల్స్ (ఎన్‌సీపీఐ విలీనం వంటివి) వాడుకుంటూ బెంగాల్‌లో తఅణమూల్ కాంగ్రెస్‌పై ప్రయోగిస్తున్నారు.

### ఝార్ఖండ్‌లో చీలిక వ్యూహం విఫలం

మహారాష్ట్ర వ్యూహాలను, ఝార్ఖండ్‌లో చోటుచేసుకున్న రాజకీయాలతో పోల్చవచ్చు. అయితే ఇ క్కడ అధికారంలో ఉన్న జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం), హేమంత్ సోరెన్ ఈ వ్యూహాలను చాలా వరకు సమర్థవంతంగా తిప్పికొట్టారు. మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరేకు అత్యంత నమ్మకస్తుడైన ఏకనాథ్ షిండే ఎలాగైతే తిరుగుబాటు చేశారో, జార్ఖండ్‌లో కూడా జేఎమ్ఎమ్ (జేఎంఎం) స్థాపక సభ్యుడు, మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ 2024లో అలాగే తిరుగుబాటు చేశారు. హేమంత్ సోరెన్ జైలు నుండి వచ్చాక తనను సీఎం పదవి నుండి తొలగించి అవమానించారని ఆరోపిస్తూ ఆయన తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరిపోయారు. మహారాష్ట్రలో థాకరే కుటుంబ ఆధిపత్యంపై షిండే తిరుగుబాటు చేస్తే, జార్ఖండ్‌లో శిబు సోరెన్ కుటుంబ (హేమంత్ సోరెన్, కల్పనా సోరెన్) ఆధిపత్యానికి వ్యతిరేకంగా చంపై సోరెన్ మరియు సోరెన్ కుటుంబ పెద్ద కోడలు సీతా సోరెన్ తిరుగుబాటు చేసి బీజేపీ గూటికి చేరారు. మహారాష్ట్రలో ఎమ్మెల్యేలను గుజరాత్, అ స్సాం తరలించినట్లే, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ అరెస్ట్ అయిన సమయంలో తమ ఎమ్మెల్యేలుచేజారిపోకుండా ఉండటానికి జేఎంఎం-కాంగ్రెస్ కూటమి తమ ఎమ్మెల్యేలను ప్రత్యేక విమానంలో పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణ (హైదరాబాద్) లోని రిసార్ట్‌కు తరలించింది. మహారాష్ట్రలో ఏకనాథ్ షిండే మెజారిటీ (2/3 వంతు) ఎమ్మెల్యేలను తీసుకువెళ్లి అసలైన శివసేన గుర్తును, పేరును దక్కించుకున్నారు. కానీ జార్ఖండ్‌లో చంపై సోరెన్ ఒంటరిగానే బీజేపీలోకి వెళ్లాల్సి వచ్చింది. జేఎంఎం ఎమ్మెల్యేలలో మెజారిటీ వర్గాన్ని చీల్చడంలో ఆయన (లేదా బీజేపీ వ్యూహం) సఫలం కాలేదు. పార్టీ గుర్తు "విల్లు-అంబు" హేమంత్ సోరెన్ వద్దే సురక్షితం గా ఉంది. మహారాష్ట్రలో ఉద్ధవ్ థాకరేపై సింపతీ కంటే షిండే సంక్షేమ పథకాలకు నగరాల్లో ఆదరణ లభించింది. కానీ జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ ఈడీ (ఈడీ) చేతిలో అరెస్ట్ కావడంపై "ఆదివాసీ అస్తిత్వం" అనే సెంటిమెంట్‌ను జేఎంఎం బలంగా వాడుకుంది. ఇది గిరిజన ఓటర్లలో బీజేపీకి వ్యతిరేకంగా పనిచేసింది. మహారాష్ట్ర వ్యూహం ద్వారా ఎంవీఏ ప్రభుత్వం పడిపోయి బీజేపీ-షిండే ప్రభుత్వం ఏర్పడింది. కానీ జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ జైలుకు వెళ్లినా చంపై సో రెన్‌ను తాత్కాలిక సీఎం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోగలిగారు. ఆ తర్వాత సోరెన్ బెయిల్‌పై









వచ్చి మళ్లీ సీఎం బాధ్యతలు చేపట్టారు. జార్ఖండ్‌లోనూ "మహారాష్ట్ర మోడల్" (ముఖ్య నేతలను లాగడం, కుటుంబ రాజకీయాన్ని దెబ్బతీయడం) ప్రయోగించినప్పటికీ, అక్కడి బలమైన సామాజిక (ఆదివాసీ) సమీకరణాలు మరియు హేమంత్ సోరెన్ ముందస్తు జాగ్రత్తల వల్ల మహారాష్ట్ర తరహాలో పార్టీ పూర్తిగా ముక్కలు కాలేదు.

TQRCG

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY
గురువారం 18-06-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 72 రూ॥ 6.00








- A strategy to undermine the Uddhav Thackeray-led Shiv Sena (UBT)
- BJP's strategy against the dynastic rule of regional parties
- BJP previously dismantled Mamata's stronghold in Bengal
- "Operation Tiger" executed through Shinde
- Hemant Soren, however, remained cautious in Jharkhand
- Sanjay Raut's strategies failed to work in Maharashtra
- BJP effectively leveraging legal loopholes

HYDERABAD NETIDHATHRI :
"Operation Tiger" is currently the most sensational political strategy in Maharashtra's political landscape. This name was given to a covert operation launched by the ruling Shiv Sena faction led by Chief Minister Eknath Shinde, aimed at weakening Uddhav Thackeray's Shiv Sena (UBT) and winning over its Lok Sabha MPs. The undivided Shiv Sena party used the 'tiger' as its symbol, which is the origin of the operation's name. Uddhav Thackeray's (UBT) faction currently has nine MPs in the Lok Sabha. Under the Anti-Defection Law, a split requires two-thirds of the MPs to break away to avoid disqualification. Therefore, the operation aims to win over at least six to seven MPs and either merge them into Eknath Shinde's Shiv Sena or form a separate group within the Lok Sabha. This move would further strengthen Eknath Shinde's position within the NDA government at the Centre. According to recent reports, six rebel MPs from the Uddhav Thackeray camp have already arrived in the national capital, Delhi. It is reported that they held a secret meeting with Chief Minister Eknath Shinde and his son, Shrikant Shinde, at the latter's residence late Tuesday night. Amidst this speculation, Uddhav Thackeray convened an urgent meeting with MPs at his Mumbai residence, 'Matoshree'; however, only four of the nine MPs attended in person, and the absence of the others lent further credence to the reports of this defection drive. Political circles are abuzz with talk that this operation could culminate on June 19—the Shiv Sena's foundation day—with the MPs potentially joining the Shinde faction on that date. Shiv Sena leader Krupal Tumane stated that discussions with seven MPs have reached the final stage and that they are prepared to work under Eknath Shinde's leadership. Conversely, Shiv Sena (UBT) leader Sanjay Raut categorically denied these reports, asserting that all the MPs remain with them and that some could not attend the meeting due to medical emergencies. He further made sensational allegations, claiming that the BJP is offering ¹ 15 crore per MP to induce defections and declaring that they would launch "Operation Wolf" to counter their rivals. In another significant development, the Uddhav faction has written to Lok Sabha Speaker Om Birla, requesting that any defecting MPs not be recognized as a separate group. If "Operation Tigera"—a strategy to poach Uddhav Thackeray's MPs and MLAs—succeeds ahead of the upcoming Maharashtra Assembly elections, it would deal an irreparable blow to both Thackeray's political future and the opposition alliance. Should the operation prove successful, the Mahayuti alliance would gain significant strength by the time of the elections, while Thackeray's brand image would face the risk of severe damage.



**Sanjay Raut's Role as Shakuni**

Just as Shakuni in the Mahabharata caused the destruction of the Kaurava clan by giving Duryodhana flawed advice, opponents believe Sanjay Raut similarly contributed to the split in the original Shiv Sena by advising Uddhav Thackeray poorly. Raut was the key strategist behind Uddhav Thackeray severing a decades-old alliance with the BJP in 2019 and joining hands with sworn enemies like the Congress and NCP. Leaders such as Ravi Rana and Pravin Darekar criticize this "unnatural alliance," arguing that it caused Shiv Sena to lose its Hindutva identity and ultimately led to Eknath Shinde's rebellion. Amidst the developments of the current "Operation Tiger," Mahayuti leader Ravi Rana recently (in June 2026) made sensational remarks, alleging that Raut is pulling strings from behind the scenes in Delhi to merge Uddhav Thackeray's faction with the Congress, effectively "playing the role of Shakuni while sitting in Delhi." Although Raut is branded as a "Shakuni" in political circles, another group of analysts' views the situation differently. Some believe that Sanjay Raut does not make decisions independently; rather, he uses his sharp rhetoric and the Saamana newspaper to publicly articulate the harsh truths that Uddhav Thackeray himself wishes to convey. He stood firmly by Uddhav Thackeray even during the party's most difficult times, when the majority of MLAs and MPs had deserted the leadership. He did not alter his course, even when faced with the prospect of imprisonment. Interestingly, some compare Raut to the character 'Sanjaya' from the Mahabharata, who narrated the events of the war to Dhritarashtra. Just as Sanjaya stood by Dhritarashtra and steered the narrative, netizens describe this Sanjay as someone who stands by Uddhav Thackeray, crafting his own narrative within Maharashtra politics. While his political strategies might appear to the opposition as "Shakuni-esque machinations," to the Uddhav Thackeray faction, he is a "soldier" fighting to safeguard the party. Since politics is a game of victory and defeat, people analyze Sanjay Raut's role from their own respective perspectives.

**Comparisons with Bengal Politics**

There are striking similarities between the political developments in Maharashtra and the recent rebellion within the Trinamool Congress (TMC) in West Bengal (events of June 2026). In both instances, remarkably similar strategies were employed to undermine regional parties. However, alongside these interesting parallels, there are also crucial differences. In Maharashtra, Eknath Shinde and Ajit Pawar engineered splits involving more than two-thirds of their respective parties' MLAs to circumvent the Anti-Defection Law. A similar scenario has now unfolded within the Trinamool Congress (TMC) in Bengal. Out of a total of 28 TMC MPs in the Lok Sabha, a group of 20 rebel MPs (representing more than two-thirds of the total)—led by Kakoli Ghosh Dastidar—has broken away. The BJP's strategy regarding Bengal is clearly visible, mirroring the way Devendra Fadnavis orchestrated the rebellion in Maharashtra. Evidence of this lies in the fact that rebel TMC MPs like Saayoni Ghosh and Prasun Banerjee have met with senior BJP leader Bhupender Yadav and Bengal Leader of the Opposition Suvendu Adhikari in Delhi. Just as the Shinde faction in Maharashtra claimed to be the "real Shiv Sena," a group of over 60 rebel TMC MLAs in the Bengal Assembly (led by Ritabrata Banerjee) is now asserting that they are the "genuine Trinamool Congress" and is staking a claim to the party's name and symbol. The rebels state that this massive revolt—much like the rebellions against Uddhav and Aditya Thackeray in the Shiv Sena and against Sharad Pawar and Supriya Sule in the NCP—is directed against the dominance and dynastic politics of Mamata Banerjee and her nephew, Abhishek Banerjee.



In Maharashtra, the Shinde faction secured recognition as the "real" party through the Election Commission without merging into any other party. However, rebel TMC MPs from Bengal adopted a different legal strategy; to avoid disqualification, they merged with a small regional party called the "Nationalist Citizens Party of India" (NCPI). Through this merger, they are extending support to the NDA alliance. While the split in the Shiv Sena directly led to Uddhav Thackeray losing the Chief Minister's post and the collapse of his government, the situation in Bengal is different; the BJP had already assumed power with a clear majority following the recent assembly elections. Consequently, this TMC split is not aimed at toppling the government but rather at severely undermining the very existence of the TMC as an opposition force. Currently, the TMC in Bengal has fractured into three segments: 1. The original faction led by Mamata Banerjee; 2. The faction of 20 rebel MPs that merged with the NCPI; and 3. The faction of rebel MLAs (led by Ritabrata) claiming to be the "real" TMC within the assembly. The "strategy of vertically splitting a party"—which succeeded in Maharashtra—has emerged as a model in national politics. Now, that same model is being upgraded and applied against the Trinamool Congress in Bengal by exploiting legal loopholes, such as the merger with the NCPI.

**Failure of the 'Split Strategy' in Jharkhand**

The political strategies employed in Maharashtra can be compared to the events that unfolded in Jharkhand. However, the ruling Jharkhand Mukti Morcha (JMM) and Hemant Soren effectively countered these tactics for the most part. Just as Eknath Shinde—a close confidant of Uddhav Thackeray—rebelled in Maharashtra, Champai Soren—a founding member of the JMM and a former Chief Minister—staged a similar rebellion in Jharkhand in 2024. Alleging that he was humiliated and removed from the Chief Minister's post after Hemant Soren's release from jail, Champai Soren joined the BJP along with his supporters. While Shinde rebelled against the Thackeray family's dominance in Maharashtra, Champai Soren and Sita Soren (the eldest daughter-in-law of the Soren family) rebelled against the dominance of the Shibu Soren family (specifically Hemant Soren and Kalpana Soren) in Jharkhand and joined the BJP. Much like the MLAs in Maharashtra were moved to Gujarat and Assam, the JMM-Congress alliance in Jharkhand—fearing the loss of their legislators following Hemant Soren's arrest—transported them via a special flight to a resort in the neighboring Congress-ruled state of Telangana (Hyderabad). In Maharashtra, Eknath Shinde managed to secure the original Shiv Sena name and symbol after taking a majority (two-thirds) of the MLAs with him. However, in Jharkhand, Champai Soren had to join the BJP alone; neither he nor the BJP's strategy succeeded in splitting the majority faction of JMM MLAs. The party's "Bow and Arrow" symbol remained securely with Hemant Soren. While Shinde's welfare schemes garnered more urban support than the sympathy for Uddhav Thackeray in Maharashtra, the JMM effectively leveraged the sentiment of "Tribal Identity" following Hemant Soren's arrest by the ED. This worked against the BJP among tribal voters. Although the Maharashtra strategy led to the collapse of the MVA government and the formation of the BJP-Shinde administration, the JMM managed to save its coalition government in Jharkhand by appointing Champai Soren as interim Chief Minister while Hemant Soren was incarcerated. Subsequently, Soren was released on bail and resumed his duties as Chief Minister. Even though the "Maharashtra model"—involving the poaching of key leaders and undermining dynastic politics—was attempted in Jharkhand, the party did not fragment completely as it had in Maharashtra, thanks to strong local social (tribal) equations and Hemant Soren's preemptive measures.





నిష్పక్షపాత వార్తల నిలయం
22nd ANNIVERSARY
నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



గురువారం 18-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 72 రూ॥ 6.00


# రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే



- దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడైనా ఎన్నికలు వచ్చినా కేసీఆర్ మళ్లీ సీఎం
- ఎస్ఐఆర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తల భేటీలో కేటీఆర్



ఖమ్మం, నేటిధాత్రి:

రాష్ట్రంలో సంక్షేమం లేదని, ఎక్కడ చూసినా కూల్చివేతలే కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

09 లో

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు





- ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- సర్కార్ బడుల నుంచే ఐఏఎస్, ఐపీఎస్‌లు వచ్చారు
- అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు
- కులమతాలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం
- ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్
- స్కూల్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది

రంగారెడ్డి, నేటిధాత్రి:

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు.



ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో విద్యార్థులతో సరదాగా ఫుట్‌బాల్ ఆడారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించిందన్నారు. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని, పెట్టుబడి అని చెప్పారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు.

గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను

09 లో

## ఆరుట్లలో సరదాగా గడిపిన సీఎం రేవంత్

### ఫుట్‌బాల్ ఆడి విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సీఎం

రంగారెడ్డి, నేటిధాత్రి:

రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం ప్రత్యేక హెలికాప్టర్‌లో జిల్లాకు చేరుకున్న సీఎం.. హెలిప్యాడ్ నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్ వరకు పాఠశాలకు చెందిన బస్సులో ప్రయాణించారు.

అనంతరం టీపీఎస్‌ను ప్రారంభించి విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడారు. ప్రీ-ప్రైమరీ విభాగాలను సందర్శించారు. పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బోటనీ, కెమిస్ట్రీ ల్యాబ్‌లను సందర్శించిన సీఎం.. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.

అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం మొక్క నాటారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. కిచెన్‌ను సందర్శించి పూరీలు చేశారు. మొత్తంగా విద్యార్థులతో సరదాగా గడిపారు.



తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుట్లలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేమ్ నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# త్యాగాలు బీఆర్ఎస్‌వి.. మోసాలు రేవంత్ రెడ్డివి

## మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్



- హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకున్న రేవంత్ రెడ్డికి హిట్లర్ గతే పడుతుంది
- రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను గాలికొదిలేశారు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, కులవృత్తుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- హుస్నాబాద్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సదస్సులో మాజీ మంత్రి హరీశ్‌రావు



హుస్నాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ కోసం పదవులను గడ్డిపోచలా వదిలేసి ఉద్యమం చేసిన పార్టీ బీఆర్ఎస్ అని, జిరాక్స్ రాజీనామాలతో రాజకీయ డ్రామాలు ఆడి అధికారంలోకి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ కోసం త్యాగాలు చేసింది బీఆర్ఎస్ అయితే, మోసాలు చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని మండిపడ్డారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ అవగాహన సదస్సుకు ముఖ్య

09 లో

# రెండో విడతలో గుడిసెవాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:

ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసెవాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసెవాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు.

అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు మంజూరు చేస్తామని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

ప్రమాదకరమైన ఇంటి పైకప్పుల మార్పునకు రూ.2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్ధిదారుడే ఇంటి నిర్మాణదారుడని తెలిపారు. బీఎల్‌సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీ ప్లస్-1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

# 2 వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కాం సాధ్యమా?

## హరీశ్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.

హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.

బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే ఎస్ఐఆర్ ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.





# అభిమాని కోసం హనుమకొండ వచ్చిన పవన్



- నిరంజన్ ధైర్యానికి ముగ్ధుడైన ఉప ముఖ్యమంత్రి
- పరామర్శతో పాటు ఆర్థిక చేయూత
- కుటుంబానికి అండగా నిలిచిన జనసేన అధినేత
- భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు కోరిన పవన్
- తెలంగాణ ప్రజల ప్రేమ మరువలేనిది: పవన్ కళ్యాణ్

వరంగల్, నేటిధాత్రి:

ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండలోని హనుమాన్‌నగర్‌లో ఉన్న బాలుడి ఇంటికి వెళ్లి అతనితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించారు.

చిన్ననాటి నుంచి తనకు పవన్ కళ్యాణ్ అంటే ప్రాణమని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించిపోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తాను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డ్యాన్స్ వీడియోలను నిరంజన్ చూపించగా, వాటిని ఆసక్తిగా వీక్షించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందజేశారు. అలాగే భద్రకాళి అమ్మవారి ఆలయంలో పూజ చేయించిన వెండి ప్రతిమను నిరంజన్ తల్లిదండ్రులకు అందించారు.

పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి వద్దకు చేరుకున్నారు. చిన్నప్పటి నుంచి పవన్ కళ్యాణ్‌పై ప్రత్యేక అభిమానం కలిగిన నిరంజన్, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ తన అభిమాన హీరోను కలవాలన్న కోరికను కుటుంబ సభ్యుల వద్ద వ్యక్తం చేశాడు. ఈ విషయం పవన్ వరకు చేరడంతో, ఆయన స్వయంగా హనుమకొండకు వచ్చి తన అభిమానిని కలిశారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు.

జన్యుపరమైన అరుదైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ తనను కలవాలని కోరుకున్న విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఉదయం నేరుగా అతని నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు చేశారు.

"కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. అతని కోరికను నెరవేర్చాలని భావించాను. ఈ రోజు అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడు చూపుతున్న అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో



నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్... నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. "తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాంతరాల్లో నిలుపుకుంటాను" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్కపిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపిస్తానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి యజమానుల అనుమతి అవసరమని నిరంజన్ తండ్రి చెప్పడంతో, స్వయంగా ఆ ఇంటి యజమానులతో మాట్లాడారు.

నిరంజన్ తల్లిదండ్రుల వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటీన్‌లో పని చేసేవాళ్లమని వారు చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపడేలా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నేతలకు సూచించారు. నిరంజన్ పరామర్శ అనంతరం పవన్ కళ్యాణ్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట జనసేన నేతలు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్.కే. సాగర్ తదితరులు ఉన్నారు.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News | 18-06-2026 | నేటిధాత్రి

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వరరావు.. స్టేషన్ హైస్కూల్ లో ఘనంగా బడిబాట...

**కేసముద్రం, నేటిధాత్రి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలో వివిధ వార్డులలో కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అల్లం రమ, జిల్లా ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, కౌన్సెలర్స్ వీరేష్, కిషోర్, ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం చే బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో ఆరు నుండి 14 సంవత్సరాలు గల విద్యార్థులను కలవడం ప్రభుత్వ పాఠశాలలోనే వారిని చేర్పించాలని కోరడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను ఒక్కొక్కరిగా వివరిస్తూ మాటల ద్వారా పాటల ద్వారా వారికి స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అల్లం రమ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, సమగ్ర అభివృద్ధి ఉంటుందని, ఉచిత భోజనం యూనిఫారాలు నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ వర్క్ బుక్స్ తో గుణాత్మకమైన విద్యను అందిస్తున్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా



సౌకర్యాన్ని పొందాలని అనవసరమైన ఖర్చులతో కార్పొరేట్ పాఠశాలలో పంపించాల్సిన పనిలేదని తప్పనిసరిగా మీ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించి వారి సర్వతోముఖభివృద్ధి తొడ్పాడు అందించాలని ఆమె కోరడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ 566 మార్కులతో మండలం లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థుల ను మా పాఠశాల లో మీయొక్క విద్యార్థులను మా చేర్పిస్తే వారిని ఒక నైపుణ్యం గల విద్యార్థులుగా జ్ఞానం పొందిన విద్యార్థులను తయారు చేసి పంపే బాధ్యత మాదని చెప్పడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులచే బడిబాట గీతాలతో అల్లరింప చేశారు ఈ కార్యక్రమంలో "తెలంగాణ సాంస్కృతిక సారథి" మిట్టగడుపుల భరత్ కుమార్ కళాబృందం బండ వెంకన్న,మిమిక్రి సురేష్, జిన్నా, అశ్విని, పాషా పాల్గొన్నారు.

# కల్వాల మోడల్ స్కూల్లో పాఠ్యపుస్తకాలు పంపిణీ



**కేసముద్రం, నేటిధాత్రి:** ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలు కలువల మోడల్ స్కూల్ విద్యార్థులకు ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రన్ విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం లక్ష రూపాయల దాకా ఖర్చు చేస్తుంది చక్కగా వినియోగించుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని చదువుతోపాటు ఆటపాటలలో కూడా ముందంజలో ఉండాలని కోరుకుంటూ ఈ సంవత్సరం మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కొనియాడారు. అనంతరం ఉప సర్పంచి రవి, వార్డ్ మెంబర్స్ బాలకృష్ణారెడ్డి గండి శ్రీనివాస్ సెక్రటరీ పేరెంట్స్ చంద్రారెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరం..



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం కెసిఆర్ కాలనీలో. ఫుడ్ ఫైజనింగ్ తో 20 .నుంచి. 30. మంది పిల్లలు అత్యవసరంగా అనారోగ్యానికి గురికాగా.కెసిఆర్ కాలనీ లో. డిప్యూటీ. DM"HO. లు. ఏంజెల్. ఆర్లేండ్ . డాక్టర్ నాగేంద్రబాబు. డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో.ప్రత్యేక వైద్య బృందం పర్యటించి. చికిత్సలు అందిస్తూ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటూ. ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే చేపడుతూ. అవసరమైన వారికి .ORS. ప్యాకెట్లు మందులు పంపిణీ చేస్తూ. అధికారులు తాగునీటి వనరులను పరిశీలించి పరిశుభ్రత. పాటిస్తూ ప్రజలు స్వచ్ఛమైన తాగునీటిని వినియోగించాలని. ORS. ద్రవాన్ని. తయారుచేసి 24. గంటల లోపు. ఉపయోగించాలని. ప్రజారోగ్య పరిరక్షణకు. అవసరమైన చర్యలను. మరింత పటిష్టంగా అమలు చేయాలని. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా. వ్యాధులను నివారించవచ్చునని. అవగాహన కల్పిస్తూ. పరిసరాల పరిశుభ్రత. డ్రైనేజీ నిర్వహణ. పారిశుద్ధ్య. చర్యలపై చర్చించి. ప్రజారోగ్య పరిరక్షణకు. అవసరమైన చర్యలు మరింత పటిష్టంగా. అమలు చేయాలని. ఇట్టి కార్యక్రమంలో. HEO. బాలయ్య. HS. ప్రమీల. సతీష్ కుమార్. MLHP. ఆరిఫ్. నవీన. సంతోష్. ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది స్థానిక అవార్డు సభ్యురాలు కల్వకుంట్ల రోజా. తదితరులు ప్రత్యేక వైద్య శిబిరంలో ఉన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరిశీలించిన చల్లా ధర్మారెడ్డి,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని రామకృష్ణాపురం,ధర్మారం, పులిగిల్ల గ్రామాల్లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు.
ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాల్లో మహిళలకు
కల్పిస్తున్న సౌకర్యాలు, శిక్షణా విధానాలను పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి,కేంద్రాల్లో అందుతున్న శిక్షణపై వారి అభిప్రాయాలు, అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో పరకాల నియోజకవర్గ మహిళలకే మొదటి ప్రాధాన్యత కల్పించడం కోసమే మా ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు పిల్లల తిరుపతి గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి,వరి కోల్ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి,ఉప సర్పంచ్, మురాల భుజంగరావు, సుదాటి వెంకన్న,పోశాల అశోక్ గౌడ్,నందికొండ గణపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, భీముడి నాగిరెడ్డి మచ్చ రవీందర్,ముప్కె రాము,రామంచ రాజేందర్, గుడికందుల శివ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బడి బాట

## భూపాలపల్లి మున్సిపల్‌చైర్మన్‌బుర్రకొమురయ్య గౌడ్..25వ వార్డుకౌన్సిలర్ పొనకంటి మేఘన శ్రీనివాస్.



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డు లో కౌన్సిలర్ పొనకంటి మేఘన శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అంగన్వాడి సెంటర్లను ప్రతిష్టాత్మకంగా అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం గుడ్లు, పాలు, బాలామృతం, వంటి పౌష్టికాహారం ప్రభుత్వం అందజేస్తుందని, దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీ లో సెంటర్లో చదువుకోవాలని అన్నారు. అనంతరం అక్కడ ఉన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. గర్భిణీ స్త్రీలకు, గుడ్లు, పాలు, బాలామృతం, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ వేముల జ్యోతి శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ డైరెక్టర్స్ నాలిక పరమేశ్వరి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ కోమల, సుభాష్ , స్థానిక కాంగ్రెస్ డాక్టర్ రమేష్, నరసయ్య, వార్డ్ అధ్యక్షుడు వావిళ్ళ స్వామి, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడి సెంటర్ మేడం పద్మ, ఆయా భాగ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి నడుం బిగించిన మొగుళ్ళపల్లి ఫోరం అధ్యక్షులుగా నీలం రాజు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు లిగట్టు ప్రదీప్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మొగుళ్ళపల్లి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్‌లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉపసర్పంచ్‌లకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, గౌరవ వేతనం, విధుల్లో స్పష్టత, గ్రామాల అభివృద్ధి కోసం ఈ ఫోరం కృషి చేయనుంది.

**నూతన కార్యవర్గం:అధ్యక్షులు: నీలరాజు... ఉపాధ్యక్షులు: నేర్వేటి శ్రీనివాస్..ప్రధాన కార్యదర్శి: బత్తిని శేఖర్...కోశాధికారి: పంగ కోమల...సలహాదారు: బొగ్గుని తిరుపతి...కళా అధిక్షులు: వావిలాల సతీష్...ట్రెజరర్: గట్టి కుమార్ స్వామి.. కార్యవర్గ సభ్యులు: కామునిి శంకర్**

జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ, ఉపసర్పంచ్‌ల హక్కుల సాధనకు రాష్ట్ర స్థాయిలో పోరాడతామన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నీలరాజు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా పనిచేస్తామని తెలిపారు.

# గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

## గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం...వెల్లడించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలురాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్టు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ -- పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్టు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారుగీతం హైదరాబాదు ప్రత్యేకత, దాని లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ అని, ఇది విద్యార్థులకు వివిధ విభాగాలలో మేజర్, మైనర్లను కలపడానికి వీలుకల్పిస్తూ, ఆయా విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా విద్యనభ్యసించ వచ్చుని తెలిపారు. ఈ విధానం అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, జ్ఞానంలో లోతు, విస్తృతి.. రెండింటినీ పొందేందుకు అనుమతిస్తుందన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్ (TG & AP EAPCET, NCET, NATA, JEE, CUET, CAT), ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించే జాతీయ-స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్-2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు. గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్టు తెలియజేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోందన్నారు. గీతం హైదరాబాదు పరివర్తనాత్మక విద్య వ్యక్తులను అర్థవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి దోహదపడటానికి శక్తినిస్తుందని తాము విశ్వసిస్తున్నట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించడం, రోబోటిక్స్, ఏఐ, వ్యవస్థాపకత, జీవశాస్త్రాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటివి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్, బహుళ-విషయాల అభ్యాస వాతావరణం ద్వారా, విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించడానికి, విమర్శనాత్మక నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, ఆవిష్కర్తలుగా,నాయకులుగా ఎదగడానికి తాము అవకాశాలను కల్పిస్తున్నట్టు ఒకింత గర్వంగా వెల్లడించారు. ఇతర వివరాల కోసం www.gitam.eduను సందర్శించాలని సూచించారు.

# వానదేవుని కోసం ఎదురుచూపు ఆందోళనలో అన్నదాత

## మట్టిని మాణిక్యంగా మార్చే రైతు కన్నీటి కథ.....



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మట్టిని బంగారంగా మార్చే రైతు బిడ్డలు కష్టపడి పంటను సిద్ధం చేస్తున్నారు. కానీ వానదేవుడు కరుణిస్తాడో లేదో అన్న ఆందోళన వారిని వెంటాడుతోంది. ఎండలకు పొలాలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. "కన్నీరు మున్నీరుగా కష్టపడి భూమిని దున్ని విత్తనం వేశాం. కానీ వర్షం రాకపోతే అంతా బూడిదలో పోసిన పన్నీరే" అని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. వానలు లేకపోవడంతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనివల్ల కష్టాలు మరింత ఎక్కువవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితులు దిగ జారుతాయని భయం వారిలో కనిపిస్తోంది. వానదేవుడు ఎప్పుడు కరుణిస్తాడో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొంది. బోరుబావులు ఉన్న రైతుల పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా, పేద రైతులు మాత్రం వర్షంపైనే ఆధారపడాల్సి ఉంటుంది. అని తెలిపారు.

# కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు ప్రిన్సిపల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటన



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు. అక్క - అన్న మెంటర్షిప్ ప్రోగ్రాం లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున కృత్రిమ మేధస్సు - డిజిటల్ లెర్నింగ్ అన్న అంశంపై అవగాహన కార్యక్రమం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో కృత్రిమ మేధస్సు ద్వారా ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాస్టర్ ట్రైనర్ ఎస్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం అమ్మ - అక్క మెంటార్షిప్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ మెంటర్స్ టీ.దేవన్న, బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమార్ లతోపాటు బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న మంచినీటి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎండీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు హన్మంత్ రెడ్డి తెలిపారు. అనంతరం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, గత 15 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడకుండా చూడటం తమ బాధ్యత అని పేర్కొన్న హన్మంత్ రెడ్డి, రాబోయే ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కాలనీకి తగినంత తాగునీటి సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.

# సీతారాంపురంలో వైభవంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి....ముగిసిన మూడు రోజుల విగ్రహ ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాలు...



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మూడు రోజులుగా అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించిన గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం ఘనంగా ముగిసింది. శ్రీలక్ష్మి,భూలక్ష్మి సహిత బొడ్రాయి,పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ గ్రామదేవతలతో పాటు నాగేంద్రుడు,నవగ్రహాల నూతన విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల నడుమ నిర్వహించారు. మహోత్సవం చివరి రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ప్రతిష్ఠించిన దేవతా విగ్రహాలను దర్శించుకుని గ్రామ ప్రజల సంక్షేమ,శాంతి,సుభిక్షాల కోసం ప్రార్థనలు చేశారు. గ్రామ ప్రజలపై అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించిన ఈ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మూడు రోజుల పాటు కొనసాగిన కార్యక్రమాల్లో యాగశాల పూజలు,హోమాలు,కలశ స్థాపనలు,ప్రాణ ప్రతిష్ఠ,ధ్వజస్తంభ ప్రతిష్ఠ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువకులు,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు,సమన్వయ కమిటీ సభ్యులు,ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపనతో సీతారాంపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొనగా, గ్రామాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం నిర్వహించిన ఈ మహోత్సవం భక్తిపారవశ్య వాతావరణంలో ముగిసింది.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
2004-2026

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునవా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్- ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు



కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?



ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్) మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# రోత రాతల చీకటి జ్యోతి..
# హరీష్‌కు అంటగట్టలేరు అపకీర్తి!




హైదరాబాద్, నేటిధాత్రి:

హరీష్‌రావు అంటే పేరు మాత్రమే కాదు. తెలంగాణ ఉద్యమ రూపం. పోరాటాల స్వరూపం. తెలంగాణ చైతన్య కిరణం. గులాబీ జెండాను ఊరూర ఎగురవేసిన సైనిక దళం. హరీష్‌రావు అంటే ఒక్కడు కాదు. ఒక వ్యవస్థ. తెలంగాణ సమాజం గుండెల్లో వున్న నాయకుడు. కేసిఆర్ వేలు పట్టుకొని నడిచిన అల్లుడు. కేసిఆర్‌తో ఉద్యమ ఉగ్గుపాలను తాగిన ఉద్యమ కారుడు. కేసిఆర్ అగుడు జాడల్లో ఉద్యమాన్ని భుజాన కెత్తుకున్న వీరుడు. కేసిఆర్ లేకుంటే హరీష్‌రావు లేడు. హరీష్‌రావు తోడు లేని ఉద్యమ కాలం కేసిఆర్‌కు లేదు. అడుగడుగునా కేసిఆర్‌కు తోడుగా, నీడగా సాగిన వ్యవస్థ హరీష్‌రావు. అలాంటి హరీష్‌రావును కేసిఆర్‌కు దూరం చేయాలని ఇప్పుడు కొత్త చూడడం లేదు. ఉద్యమ కాలం నుంచే కేసిఆర్‌కు హరీష్‌ను దూరం చేయాలని చాల ప్రయత్నాలు జరిగాయి. కాని అప్పుడు సాధ్యం కాలేదు. ఇప్పుడు సాధ్యం కాదు. ఎప్పుడూ సాధ్యం కాదు. అది అందరికీ తెలుసు. అయినా కొందరి ఆశలు పగటి కలలుగా వుంటున్నాయి. వారి కళ్లల్లో కనిపించాలని కోరుకుంటున్నారు. కాని అది సాధ్యమయ్యేది కాదు. అయినా ఏదో రకంగా హరీష్‌రావును బిఆర్‌ఎస్‌కు దూరం చేయాలన్న కంకణం కట్టుకున్నారు. అయితే గత ఎన్నికల ముందు హరీష్‌రావు ఓ ఛానల్‌లో తనపై ఏ చూతిగాడు ప్రచారం చేసినా చెప్పుతో కొడతా? అని గట్టిగా చెప్పారు. అయినా సిగ్గూ శరం లేని కొన్ని ఆంద్రా మీడియా సంస్థలు పనిగట్టుకొని ప్రచారం చేస్తూనే వున్నాయి. ఇటీవల ఓ చీకటి జ్యోతి పత్రికలో, పిచ్చి పలుకులో రోత కూతలు రాశారు. ఆ ఛానల్‌లో చర్చల మీద చర్చలు పెట్టి దిగజారిన ముచ్చట్లు చెప్పుకున్నారు. కాని హరీష్‌రావు నిబద్దత తగ్గించాలని పదే పదే గత ఇరవై ఏళ్లుగా ప్రయత్నం చేస్తూనే వుంది. అయితే ఇదంతా హరీష్‌రావు మీద కోపమే కాదు, బిఆర్‌ఎస్ మీద పగ. తెలంగాణలో బిఆర్‌ఎస్ లేకపోతే, ఆంద్రా పార్టీలు పాగా వేసేందుకు వీలౌతుందన్నది వారి ఆశ. ఆ గత పదేళ్ల కాలంలో సాగలేదు. ఆంద్రా పార్టీల ఉనికి కనిపించలేదు. తెలంగాణ వచ్చినా ఆంద్రా పార్టీల కుట్రలు మానకపోవడంతో, ఓటుకు నోటు కేసు ద్వారా తెలుగుదేశం పార్టీని తెలంగాణ పొలిమేర దాకా కేసిఆర్ తరిమేశారు. తెలంగానలో ఆంద్రా పార్టీలు అడుగు పెట్టకుండా చేశారు. పదేళ్లపాటు తెలంగాణ వైపు ఆంద్రా పార్టీలు కన్నెత్తి చూడకుండా చేశారు. అప్పటి నుంచి తెలంగాణలో అడుగు పెట్టాలని ఆంద్రా పార్టీలు చూస్తూనే వున్నాయి. కాని కాలం కలిసి రాలేదు. ఆంద్రా పత్రికలు, ఛానళ్లలో అనేక అసత్య కథనాలు రాయించారు. ప్రసారం చేయించారు. కాని కేసిఆర్ తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేశారు. కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి, తెలంగాణలో ఇక అడుగు పెట్టకుండా కేసిఆర్ చేస్తున్నాడని అనేక కుట్రలు పన్నారు. అభివృద్ధి ఆగిపోవాలని చూశారు. తెలంగాన ప్రగతిని అడ్డుకోవాలని కూడా ప్రయత్నం చేశారు. అయినా కుదలేదు. గత ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఓడిపోయిన తర్వాత మళ్లీ ఆంద్రా పార్టీలకు ఒక దారి దొరిందన్న సంబరం మొదలైంది. అంతకు ముందు తెలంగాణకు ఆంద్రా నాయకులు వచ్చినా, వున్నా, వారున్నట్లు కూడా ఎవరికీ తెలియకపోయేది. వచ్చి వెళ్లినట్లు కూడా ఎవరికీ తెలియకుండానే వుండేది. కాని ఇప్పుడు తెలంగాణకు వస్తున్న వార్తలు కూడా పత్రికల్లో వచ్చేలా చూసుకుంటున్నారు. ఆఖరుకు తెలంగాణలో కూడా వుంటాం. తిరుగుతాం. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదంటూ కూతలు కూడా కూస్తున్నారు. ఇదే సరైన సమయం అనుకుంటూ హరీష్‌రావు మీద లేనిపోని వార్తలు మొదలు పెట్టారు. అసలు హరీష్‌రావు ఇతర పార్టీలలోకి వెళ్లాల్సిన అవసరం లేదు. ఎవరైనా ఇల్లుకట్టుకొని, కిరాయి ఇంట్లో వుండాలని అనుకుంటారా? ఈ మాత్రం జ్ఞానం లేని ఆంద్రా మీడియా సొల్లు రాతలు రాస్తుంది. బిఆర్‌ఎస్ అనేది కేసిఆర్ కలల రూపం. తెలంగాణ ఉద్యమ సారధి కేసిఆర్ బిఆర్‌ఎస్‌ను ఏర్పాటు చేశారు. బిఆర్‌ఎస్ అనే పార్టీ విత్తనం కేసిఆర్ పెడితే, దాన్ని మొక్కను చేసి, పెంచి పెద్ద చేసి, మానును చేసిన నాయకుడు హరీష్‌రావు. అయినా హరీష్‌రావుకు పదవులు కొత్త కాదు. ఆయన ఎమ్మెల్యే కాకముందే ఉమ్మడి రాష్ట్రంలోనే మంత్రిగా పనిచేశారు. అతి తక్కువ సమయంలో ఏడు సార్లు వరుస విజయాలు సొంతం చేసుకున్న నాయకుడు హరీష్‌రావు. తెలంగాణ రాజకీయాల్లో హరీష్‌రావుకు వున్న ఎన్నికల రికార్డు మరెవరికీ లేదు. పదేళ్లపాటు తెలంగాణలో మంత్రిగా పనిచేశారు. ఇంతకన్నా తాను ఎక్కువగా కోరుకోవడం లేదని కూడ అనేక సార్లు చెప్పారు. కేటిఆర్ నాయకత్వాన్ని ఆయన ఏనాడో ఆమోదించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ ఎలాగూ గెలుస్తుంది. గెలిచిన తర్వాత ఏదో ఒక సమయంలో కేటిఆర్ సిఎం. అవుతారన్న సంగతి హరీష్‌కు తెలియంది కాదు. గతంలోనే కేటిఆర్‌ను సిఎం. చేస్తే మీరు సహకరిస్తారా? అని మీడియా అడిగిన ప్రతీసారి నాకు అంగీకారమే అని అనేక సార్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ గెలిస్తే కేటిఆర్ సిఎం. అవుతారన్న సంగతి తెలియనంత అమాయకుడు హరీష్‌రావు కాదు. అయినా ఇప్పుడు పార్టీ కోసం ఆయన పడుతున్న తపన చూస్తూ కూడా హరీష్‌రావు మీద లేని పోని వార్తలు రాస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బిజేపి తెలంగాణకు బద్ద వ్యతిరేకి. ఉద్యమ కాలంలో తెలంగాణకు మద్దతిచ్చిన బిజేపి నాయకులు వేరు. ఇప్పుడు పాలన సాగిస్తున్న బిజేపి నాయకులు వేరు. తెలంగాణ వద్దన్న అద్వానీ లాంటి వారు కూడా పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అంటే తెలంగాణకు ద్రోహం చేయాలనుకున్నవారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని చెప్పడానికి ఇదొక్కటి చాలు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ఏర్పాటు మీద విషం చిమ్మే బిజేపి లోకి హరీష్‌రావు ఎందుకు వెళ్తారు? అలాంటి అవకాశ వాద రాజకీయాలే చేయాలనుకుంటే ఆయన తెలంగాణ ఉద్యమమే చేసేవారు కాదు. ఉద్యమంలో వుండేవారు కాదు. ఉద్యమ కాలంలో పదవులను తృణ ప్రాయంగా వదిలేసిన నాయకుడు హరీష్‌రావు. కేసిఆర్ ఎప్పుడు రాజీనామా చేయమంటే అప్పుడు ఉద్యమ కాలంలో రాజీనామా చేశారు. పదవుల మీద ఆశ లేదని ఆనాడే నిరూపించుకున్నాడు. ఇప్పుడు పదవుల మీద ఆశ పెట్టుకుంటాడా? అందులోనూ తెలంగాణ విషయంలో తల్లిని చంపి బిడ్డను బతికించారని మాట్లాడే బిజేపి నాయకులతో చేతులు కలుపుతారా? తెలంగాణ ఉద్యమం చేసిన నాయకుడు, తెలంగాణ సాధనలో భాగస్వాముడు, కేసిఆర్ తర్వాత కనిపించే నాయకుడు బిజేపి వైపు చూస్తారా? తాను చేసిన ఉద్యమాన్ని, తన కీర్తిని తానే చెరిపేసుకుంటారా? కేవలం పదవలు కోసం ఆరాటపడతాడనుకుంటే వారి మూర్ఖత్వమే అవుతుంది. ఓ వైపు కేటిఆర్, హరీష్‌రావులు కృష్ణార్జులుగా పార్టీని గెలిపించేందుకు రాష్ట్రమంతా తిరుగుతున్నారు. సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం నూరిపోస్తున్నారు. వారికి అండగా వుంటున్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ప్రజల కోసం నిలబడుతున్నారు. కేసిఆర్ పాలనలో సంతోషంగా వున్న ప్రజలు గోస పడుతుంటే చూడలేక వారికి ధైర్యం చెబుతున్నారు. జనంలో మరో తెలంగాణ చైతన్యం నింపుతున్నారు. అలా కేటిఆర్, హరీష్‌రావులు ప్రజల్లోకి వెళ్తుంటే జనం హరతులిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు. స్వాగతాలు చెబుతున్నారు. కేసిఆర్ ను మళ్లీ సిఎం చేసుకుంటామని ప్రజలే అంటున్నారు. ఇలాంటి సమయంలో బిఆర్‌ఎస్‌లో ఏదో అలజడి సృష్టించాలని ఆంద్రా పార్టీలు, మీడియా పనిగట్టుకొని చేస్తున్న అబద్దాల ప్రచారం సాగిస్తున్నారు. హరీష్‌రావు ఆత్మస్థైర్యం దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు. ఇలాంటి ఎన్నో కుట్రలను ఉద్యమ కాలంలోనే చూసి హరీష్‌రావు ముందు అలాంటి వార్తలు జోకులు మాత్రమే...చీకటి జ్యోతివి పగటి కలలే!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## తొలకరి జల్లులు పడిన వేళ
# పల్లెల్లో పనుల వేళ



- మండల వ్యాప్తంగా ఊపందుకున్న సాగు పనులు
- దుక్కులు,భూముల చదును,విత్తనాల నాటేందుకు రైతుల సన్నాహాలు





పరకాల,నేటిధాత్రి:

మండల పరిధిలో ఇటీవల కురిసిన తొలకరి వర్షాలు రైతన్నల ముఖాల్లో కొత్త ఆశలను నింపాయి.గత కొన్ని వారాలుగా మండుతున్న ఎండలతో పొడిబారిపోయిన భూములు వర్షపు జల్లులతో తడవడంతో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.వర్షం కురిసిన వెంటనే రైతులు వ్యవసాయ పనులపై దృష్టి సారించి ఖరీఫ్ సాగుకు సన్నాహాలు ప్రారంభించారు.తెల్లవారుజాము నుంచే రైతులు తమ పొలాలకు చేరుకుని ట్రాక్టర్లతో దుక్కులను దున్నిస్తూ పనులు చేపడుతున్నారు.పలు గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలు ట్రాక్టర్ల రాకపోకలతో సందడిగా మారాయి. కొంతమంది రైతులు భూములను చదును చేస్తుండగా,మరికొంత మంది విత్తనాల నాటేందుకు అచ్చులు వేయడం,నీటి మార్గాలను సరిచేయడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు.ముఖ్యంగా పత్తి,మొక్కజొన్న,వరి పంటల సాగుకు రైతులు పెద్దఎత్తున సిద్ధమవుతున్నారు.ఇప్పటికే విత్తనాలు,ఎరువులు,పురుగుమందుల కొనుగోళ్ల కోసం వ్యవసాయ కేంద్రాల వద్ద రైతుల రద్దీ పెరిగింది.కొందరు రైతులు ముందస్తుగా భూములను సిద్ధం చేసుకుని మంచి వర్షాల కోసం ఎదురుచూస్తుండగా, మరికొందరు వర్షాల అనుకూలతను బట్టి విత్తనాలు నాటేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.గత ఏడాది వర్షాభావం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈసారి మంచి వర్షాలు కురవాలని ఆశాభావంతో ఉన్నారు.ప్రారంభ వర్షాలు ఆశాజన కంగా ఉండటంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో మంచి దిగుబడులు వస్తాయని రైతులు భావిస్తున్నారు. వరుసగా వర్షాలు కురిస్తే సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశముందని చెబుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి.పొలాల దున్నుడు,భూముల చదును,అచ్చులు వేయడం, విత్తనాల సిద్ధం,ఎరువుల ఏర్పాట్లు వంటి పనులతో పల్లెల్లో వ్యవసాయ వాతావరణం నెలకొంది.ఉదయం నుంచే రైతులు,కూలీలు పొలాల్లో బిజీగా కనిపిస్తుండగా గ్రామాల్లో కొత్త సందడి కనిపిస్తోంది.రైతన్నలు ఆశతో పొలాల బాట పట్టగా గ్రామీణ జీవనంలో మళ్లీ సాగు సందడి కనిపిస్తోంది.

# ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

**జూన్ 20న కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలి : రాష్ట్ర అబ్జర్వర్ గజ్జి డేవిడ్**



వరంగల్, నేటిధాత్రి:

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ నగరంలోని పలు డివిజన్లలో జెండా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్ర అబ్జర్వర్, వరంగల్ ఈస్ట్ డ వెస్ట్ నియోజకవర్గాల అబ్జర్వర్ గజ్జి డేవిడ్ సూచనలతో జిల్లా ఈస్ట్ డ వెస్ట్ ఇన్‌చార్జ్ వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ సర్కార్ బావి, 20వ డివిజన్ కాశిబుగ్గ గాంధీ విగ్రహం, 18వ డివిజన్ నర్సంపేట్ లేబర్ కాలనీ, 11వ డివిజన్ హంటర్ రోడ్ ఓల్డ్ బీట్ బజార్ జంక్షన్, 42వ డివిజన్ ఆర్టీవో ఆఫీస్ జంక్షన్, 56వ డివిజన్ గోపాల్పూర్ ప్రాంతాల్లో తెలంగాణ రక్షణ సేన జెండాలను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం ఈ నెల 20వ తేదీన వరంగల్ పోరుగడ్డపై కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా జరగనున్న తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి గజ్జి డేవిడ్, వెలిగేటి రవికుమార్‌లు స్థల పరిశీలన నిర్వహించారు. తదుపరి ఎనుమాములలోని వెలిగేటి రవికుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అబ్జర్వర్ గజ్జి డేవిడ్ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే విధంగా జూన్ 20న నిర్వహించనున్న కల్వకుంట్ల కవిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ డ వెస్ట్ అబ్జర్వర్ గజ్జి డేవిడ్, వరంగల్ ఈస్ట్ , వెస్ట్ ఇన్‌చార్జ్ వెలిగేటి రవికుమార్, వరంగల్ సీనియర్ నాయకురాలు నూరున్నిస, మానుపాటి రమేష్, హనుమకొండ సీనియర్ నాయకురాలు మంజుల, తడిగొప్పుల మల్లేష్, సోల్తి కిషోర్, లత, భరత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవేతో రైతులకు ఇబ్బందులు

- పైపులు ఏర్పాటు చేయకపోవడంతో పొలాలకు నీరు అందని పరిస్థితి
- అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతుల విజ్ఞప్తి



పరకాల,నేటిధాత్రి:

పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామం మీదుగా నిర్మాణమవుతున్న నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే కారణంగా స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పెద్ద చెరువు మత్తడి నీరు వ్యవసాయ భూములకు చేరకుండా హైవే నిర్మాణం అడ్డుగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూముల మధ్యగుండా హైవే నిర్మాణం చేపట్టడంతో,అవతల వైపున ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లే మార్గం పూర్తిగా నిలిచిపోయిందని రైతులు తెలిపారు.ముఖ్యంగా రాగాడి పాయ,బలుసుల పాయ పరిధిలో ఉన్న దాదాపు 70 ఎకరాల సాగుభూములకు నీరు అందని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.హైవే నిర్మాణ సమయంలో చెరువు మత్తడి నీరు,వర్షపు వరద నీరు సహజంగా పొలాలకు వెళ్లేందుకు పైపులు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ,ఎలాంటి పైపులైన్‌లు వేయకుండా నేరుగా రోడ్డు నిర్మాణం చేపట్టారని రైతులు ఆరోపిస్తున్నారు.దీంతో సాగు భూములకు నీరు ఎలా చేరుతుందో అర్థం కాక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై రైతులు పలుమార్లు హైవే నిర్వాహకులను కలిసి పైపులు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ,వేస్తామని చెప్పడం తప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు.ఇదే పరిస్థితి కొనసాగితే చెరువు నుంచి వచ్చే వరద నీరు బయటకు వెళ్లే మార్గం లేక గ్రామ చెరువు సమీపంలోని ఇండ్లలోకి నీరు చేరే ప్రమాదం కూడా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.భారీ వర్షాలు కురిసే సమయంలో గ్రామంలో ముంపు పరిస్థితులు ఏర్పడే అవకాశముందని చెబుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి హైవే వద్ద అవసరమైన పైపులైన్‌లు ఏర్పాటు చేసి రైతుల పంటపొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతుల సాగుభూములు దెబ్బతినకుండా ప్రభుత్వం,సంబంధిత హైవే అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

### నీరు అందకపోతే వ్యవసాయం ఎలా చేసుకోవాలి

నీరు అందకపోతే మా రైతులం ఎలా జీవనం గడపాలి.మాకు ఉన్న కాస్త వ్యవసాయ భూములకు కూడా నీరు వెళ్లకుండా హైవే నిర్మాణం అడ్డుగా మారింది.చెరువు మత్తడి నీరు పొలాలకు చేరకపోతే సాగు చేసుకోవడం చాలా కష్టమవుతుంది.రాగాడి పాయ,బలుసుల పాయ ప్రాంతాల్లో ఉన్న భూములు పూర్తిగా నీటి మీదే ఆధారపడి ఉన్నాయి.అధికారులు,హైవే నిర్వాహకులు వెంటనే స్పందించి పైపులు ఏర్పాటు చేసి మా రైతులకు న్యాయం చేయాలి. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇప్పటికైనా సమస్యను పరిష్కరించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటుంది.రైతుల ఇబ్బందులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి.





కోడెపాక కృష్ణం రాజు, మళ్ళక్కపేట గ్రామ రైతు

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు
# రాజకీయ పార్టీల సహకారం కీలకం

వరంగల్, నేటిధాత్రి :

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్వో), జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ చాహాత్ బాజ్‌పాయి పేర్కొన్నారు.

బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) సమక్షంలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు డిక్లరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు.

పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీనే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారు, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని వివరించారు.

ఎస్ఐఆర్‌పై ఉన్న అపోహలను రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు తొలగించాలని కోరారు. ఇది ఏ రాజకీయ పార్టీకి, మతానికి లేదా వర్గానికి సంబంధించిన కార్యక్రమం కాదని, అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.

ప్రక్రియ పూర్తైన తర్వాత జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని తెలిపారు. పేర్లు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ద్వారా సవరణలకు అవకాశం ఉంటుందని చెప్పారు.

ఓటర్ల సందేహాల నివృత్తి కోసం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, ప్రజలు భాగస్వాములు కావాలని ఈఆర్వో చాహాత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999